# భారత్-రష్యా అంతర్ ప్రభుత్వ కమిషన్ 22 వ సమావేశం

సెప్టెంబర్ 12, 2016

భారత్-రష్యా ల మధ్య వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక మరియు సాంస్కృతిక సహకారం పై వున్న అంతర్ ప్రభుత్వ కమిషన్ (IRIGC-TEC) యొక్క 22 వ సమావేశం న్యూ ఢిల్లీ లో సెప్టెంబర్ 13, 2016 న జరగనున్నది. భారత డెలిగేషన్ కు విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ నేతృత్వం వహించనుండగా, రష్యన్ డెలిగేషన్ కు రష్యన్ ఫెడరేషన్ ప్రభుత్వ డిప్యూటీ ఛైర్మన్ HE Mr. ద్మిత్రి ఓలేగొవిచ్ రోగోజీన్ నేతృత్వం వహిస్తారు. కమిషన్ యొక్క చివరి సమావేశము అక్టోబర్ 2015 లో మాస్కో లో జరిగింది.

వాణిజ్య, ఆర్థిక, శాస్త్ర, విద్యా మరియు సాంస్కృతిక సహకారం తో సహ అనేక ద్వైపాక్షిక అంశాలను సమీక్షించటానికి ఈ అంతర్ ప్రభుత్వ కమిషన్ ఒక ఫ్రేమ్ వర్క్ ను అందిస్తుంది.

భారత్ మరియు రష్యా ఓ ప్రత్యేక మరియు అరుదైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకొంటున్నాయి. రాబోయే సమావేశములో, విదేశాంగ మంత్రి మరియు డిప్యూటీ ఛైర్మన్ రోగోజీన్ IRIGC-TEC క్రింద వున్న అనేక వర్కింగ్ గ్రూపులు మరియు సబ్ గ్రూపుల పనితీరును సమీక్షిస్తారు మరియు అక్టోబర్ 2016 లో జరగనున్న రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు HE Mr. వ్లాదిమిర్ పుతిన్ పర్యటన ఏర్పాట్ల గురించి చర్చిస్తారు.

న్యూ డెల్లి
సెప్టెంబర్ 12, 2016